బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ విద్యార్థి నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 2 : బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ గౌతమ్ పోట్రుకు వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ నాయకుల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే కుల గణన ప్రక్రియ ప్రారంభించి, బీసీ కులాల వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రం, ప్రధాన కార్యదర్శి గౌతం ప్రజాపతి, కార్యదర్శులు పూస శివ తేజ, అర్జున్, సహ కార్యదర్శి సురేశ్ ప్రజాపతి, మహేశ్, మనోజ్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో ప్రత్యేక పూజలు

కీసర, సెప్టెంబర్ 2; కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, వంశపారంపర్య ధర్మకర్త వెంకటేశ్ వేదపండితుల మంత్రోచ్చరణలతో మూలవిరాట్‌కు తేనె, ఆవు పాలు, చెరుకు రసం, పంచామృతంతో మహాన్యాస పూర్వక రుద్రాభికం నిర్వహించారు.శివభక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అన్నాభిషేకంతో పూజ కార్యక్రమాలను ముగించారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ నాగలింగం శర్మ, ఈఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

పారిశ్రామిక ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించండి

● టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి

కాప్రా, సెప్టెంబర్ 2: తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డిని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్, చర్లపల్లి, నాచారం, మల్లాపూర్, కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఇందుకు టీజీఐఐసీ చైర్మన్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వరద ముంపు తలెత్తకుండా పటిష్ట చర్యలు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 2: వరద ముంపు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు తెలిపారు. సోమవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌ల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానికులు డీసీలకు తైజార్ తరలింపు, అక్రమ నిర్మాణాలు, టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం, పార్కుల అభివృద్ధి, వీధుల్లో చెత్త తొలగింపు, స్ట్రీట్ లైట్లు, ఇంజనీరింగ్ సమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

అక్రమంగా నిర్మించిన పలు భవనాలను ఇప్పటికే సీజ్ చేశామన్నారు. చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటామని, వరద ముంపు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రవణ్, ఏసీపీ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో సమస్యలు తెలుసుకుంటున్న డీసీ రాజు

బోడుప్పల్ ప్రధాన రహదారులను విస్తరిస్తాం..

● మేయర అజయ్‌యాదవ్

బోడుప్పల్, సెప్టెంబర్ 2 : బోడుప్పల్ చేరుకునే అన్ని ప్రధాన రహదారులను విస్తరించనున్నట్లు మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ వెల్లడించారు. ప్రధాన రహదారుల విస్తరణకు కావలసిన నిధులు, ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. సోమవారం చెంగిచర్ల నుంచి బొల్లిగూడెం మీదుగా బోడుప్పల్‌కు చేరుకునే ప్రధాన రహదారి, చిలుకనగర్-బోడుప్పల్ ప్రధాన రహదారి కొలతలను సంబంధిత అధికారులు సేకరించారు. కొలతలను మేయర్ పరిశీలించి మాట్లాడారు. 100 ఫీట్లు, 66 ఫీట్ల వెడల్పు రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగయ్యాయాదవ్, కిరణ్‌కుమార్‌రెడ్డి,చందర్‌గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బొల్లిగూడెం-బోడుప్పల్ ప్రధాన రహదారి కొలతలు తీసుకుంటున్న అధికారులు, పరిశీలిస్తున్న బోడుప్పల్ మేయర్ అజయ్‌యాదవ్

కుషాయిగూడలో 'హైడ్రా' పరిశీలన

కుషాయిగూడ సర్వేనంబర్ 199లో స్థలాన్ని రెవెన్యూ, సర్కిల్ అధికారులతో కలిసి పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

చర్లపల్లి, సెప్టెంబర్ 2 : కుషాయిగూడ పరిధిలోని సర్వే నంబర్ 199లో చేపట్టిన నిర్మాణాలను కాప్రా తహసీల్దార్ సుచరితతో కలిసి హైడ్రా, సర్కిల్ అధికారులు సోమవారం పరిశీలించారు. 199 సర్వే నంబర్‌లో వెలిసిన నిర్మాణాలతోపాటు రెండు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం స్టేడియం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సైతం హైడ్రా అధికారులు పరిశీలించి పలు విషయాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా శ్మశానవాటిక స్థలాన్ని పరిశీలించి రికార్డుల ప్రకారం ఉండాల్సిన భూమిపై సర్వే నిర్వహించి నివేదిక అందించాలని రెవెన్యూ, సర్కిల్ అధికారులను అదేశించినట్లు సమాచారం. ముఖ్యంగా స్టేడియం స్థలం కోర్టులో ఉండటంతో అందుకు సంబంధించి నివేదికలను పరిశీలించి కోర్టులో ఉన్న స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నట్లు సమాచారం. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూలిన విద్యుత్ స్తంభాలు.. సిబ్బంది మరమ్మతులు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 2 : నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో మూడు రోజులుగా కురిసిన వర్షాలకు కూలిన స్తంభాలు, నేలకొరిగిన చెట్లను విద్యుత్, మున్సిపల్ సిబ్బంది తొలగించారు. కూలిన స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను వేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. నేల కొరిగిన చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నారు. వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్లు కౌకుంట్ల చంద్రారెడ్డి, వసుపతి ప్రణీత సూచించారు.

దమ్మాయిగూడ 6వ వార్డు ప్రజయ్‌సాయిగార్డెన్‌లో ఇంటి ముందు విరిగి పడిన విద్యుత్ స్తంభం

ముంపు ప్రాంతాల్లో పీర్జాదిగూడ మేయర్ పర్యటన

పీర్జాదిగూడ 15వ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాల్లో సోమవారం మేయర్ అమర్‌సింగ్, కార్పొరేటర్ మంజులారవీందర్, అధికారులు, నాయకులు పర్యటించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

– పీర్జాదిగూడ, సెప్టెంబర్ 2

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 2 : నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు బ్రహ్మయ్య కాలనీకి చెందిన కుందనపల్లి మాధవకృష్ణకు సీఎం సహాయ నిధి కింద రూ.22,500 చెక్కు మంజూరైంది. సోమవారం ఆ చెక్కును మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కౌన్సిలర్ గూడూరు సబితాఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో మాధవకృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మధుగౌడ్, రాధాకృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT ATHVELLY (MEDCHAL)

O.S.No: 409 of 2024

Between:
Sri. Varun Tej Reddy Chilkuri & Another ...Plaintiff's
AND
Sri. Purushotham Reddy Ramidi & Others ...Defendants

To,
D3: All Concerned

Take notice that the plaintiffs have filed the above suit for declaration, declaring them as the legal heirs and successors of deceased Late: Chilukuri Krishna Reddy & Late: Manjula Baddam and the said case is stands posted to 06-09-2024. If any person or persons having any claims, objections if whatsoever, they may appear either in person or through an Advocate before the above Hon' ble Court on 06-09-2024 at 10-30 A.M. Otherwise the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the all that the half of the share in open place admeasuring 605.0 Sq. yards equivalent to 5050.78 Sq. Meters in survey No. 245 (as per pahani new Survey No:245/EE Situated at Sampanbole Village, Jaggamguda Gram Panchayath, Sahmirpet Mandal, Medchal Malkajgiri District and bounded by: **NORTH:** Open land of Keesari Krishna, **SOUTH:** Open land of Nirugonda Raghu Ramulu, EAST:10' Wide Road, **WEST:** Open Land of Nirugonda Yella Goud.

"BY ORDER OF THE COURT"
Sd/- K.P.SARADHI, Advocate
Flat No: 102,
Temple View Residency,
Opp: Bata Show Room,
Lane Beside: L.P.G. Auto Station,
Lakdikapul, Hyderabad. 9246374879

IN THE COURT OF HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM X ADDL M.M : AT : ATHIVELLI.

O.S. No. 302 OF 2023

Between:
Smt. Varsha Saoundarya Manda
Rep by her GPA Smt Sasi Rani Manda ...Plaintiff/s
AND
Sri Vijaya Reddy and 35 Others ...Defendants

To,
3. SRI SIDDI DEVELOPERS, a FIRM represented Its Partners P. Narotham Rao, S/o. Prakash Rao Aged about 59 years, Occ: Business, R/o 6-3-665/2/4, Somajiguda, Hyderabad-82. &
Mr. N. SANJEEV RAO, S/o N. RAMA RAO, Aged about 43 years, Business R/o Plot No. 113 & 114,Maruthinagar, AS Rao Nagar, Hyderabad-62.
4. Maddula Srinivas Reddy, S/o. Maddula Narsimha Reddy, Aged about 55 years, Occ: Business, R/o 6-152, Maisammaguda, Gundlapochampally, Medchal Mandal, Medchal- Malkajgiri District, T.S.-500014.
6. Subash, S/o Not Known, Occ; Business, Plot No. 238 & 239, H.No.1-5-1084/3, Mahalaxmi House, Mangapura Coloy, Road No.3, Old Alwal, Hyderabad-10
7. A.M. Vatcha, S/o M.D. Vatcha, Aged about 78 years, Occ: Retired H.No. 5-9-91, Chapal Road, Hyderabad-1.
10. Dr. Siva Kumar Reddy, S/o Late Obul Reddy, Aged about: 50 years, Occ: Business, Plot No. 10-11, Sandya Towers, Nizampet Road, Hydernagar, Kukatpally, Hyderabad-85
11. Smt Soumani Devi, W/o Late K. Srinivas Reddy, Aged about 77 Years, Occ: House wife, R/o H.No. 3-53, Kondangal Mandal, Mahabubnagar District.
12. Smt Saritha Reddy, Do/ Late K. Srinivas Reddy, Aged about 52 years, Occ: House wife, R/o H. No. 7-143/1, Nagender Nagar, Habsiguda, Hyderabad-007.
13. Srinath Reddy, S/o Late K. Srinivas Reddy, Aged about 54 years, Occ: Agricuture, R/o H. No. 1A, Plot No. 47, SKR Enclave, Road No. 70, Jublee Hills, Hyderabad-096
15. Shankar Yadav, S/o Late B. Agaiah, Aged 51 years, Occ; Business, R/o H.No. 11-2-907 & 908, Habeebnagar, Hyderabad.
16. Chinta Kistaiah @ Chintala Pedda Kistaiah, S/o Chinta Bala Mallaiah, Aged 65 years,
17. Chinta Satyanarayana @ Cintala Satayanarayana, S/o Chintala Bala Mallaiah, Aged 57 years,
18. Chinta Ramaiah, S/o Late Chinta Mallaiah, Aged 97 years,
19. Chinta Narasimha @ Chintala Narasimha, S/o. Chinta Ramaiah, Aged 62 years.
20. Chinta Balaiah @ Chintala Balaiah, S/o Chinta Ramaiah, Aged 60 years,
21. Chinta Kistaiah @ Chintala Kistaiah, S/o Chinta Ramaiah, Aged 58 years,
22. Chinta Pochaiah @ Chintala Pochaiah, S/o. Chinta Ramaiah, Aged 45 years,
23. Chinta Mallesh @ Chintala Mallesh, S/o Chinta Ramaiah, Aged 43 years.
24. Chinta Anjenelu @ Chintala Anjenelu, S/o Chinta Ramaiah, Aged 37 years,
25. Chinta Chandraiah @ Chintala Chandraiah, S/o Late Chinta Mallaiah, Aged 92 years,
26. Chinta Yadaiah @ Chintala Yadagiri, S/o Late Chinta Chandraiah, Aged 49 years,
27. Chinta Mahankali @ Chintala Mahankali, S/o Late Chinta Chandraiah, Aged 47 years,
28. Chinta Sathaiah @ Chintala Sathaiah, S/o Chinta Chandraiah, Aged 43 years.
29. Chinta Mallesh @ Chintala Malleshi, S/o Chinta Chandraiah, Aged 41 years,
30. Chinta Shankaraiah @ Chintala Shankaraiah, S/o Chinta Chandraiah, Aged 39 years.
31. Chinta Dasharath @ Chintala Dasharath, S/o Chinta Chandraiah, Aged 37 years,
32. Maddula Chinna Narsimha alias Maddula Chinna Narasimha Reddy, S/o Muthyam Reddy, Aged about 85 years,
33. Maddula Agaum Reddy, S/o. Malla Reddy, Aged about 55 years,
34. Maddula Muthyam Reddy, S/o. M.Chinna Narasimha Reddy, Aged 45 years.
35. Maddula Prabhakar Reddy, S/o M. Chinna Narasimha Reddy, Aged 54 years, Occ: Agriculture, R/o Suraram Colony, Quthubullapur Mandal, R.R. District.
4, 16 to 35 are R/o Maisammaguda Hamlet, Gundlapochampally Village, Medchal Mandal, R.R. District.

Please take notice that the Plaintiff herein has filed the above suit for declaring the Plaintiff as the absolute owners and possessors of the Suit Schedule Property along with other reliefs. Now the matter is posted on **03-10-2024** before the Hon'ble Court for your appearance in this court at 10.30 A.M in person or by pleader duly instructed. Failing which, the Suit will be decided in your absence in favour of Plaintiff on merits.

(BY ORDER OF THE COURT)
Sd/- M/s. APPA REDDY MANDA,
ADVOCATE,
Flat No. G-3,Plot No. 2/1,
Jayanagar, New Bowenpally,
Secunderabad-500011
Cell.No. 9440048045

ఘనంగా నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు

అల్వాల్‌లోని వృద్ధాశ్రమంలో పండ్లను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 2: ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అల్వాల్ సర్కిల్ కౌకూర్‌లోని వృద్ధాశ్రమంలో పండ్లను అందజేశారు. శ్రీవిజ్ఞాన్ ఆటిస్మ్ స్పెషల్ స్కూల్‌లో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. మల్కాజిగిరి సర్కిల్ ఉప్పరిగూడలోని వాత్సల్య సంధు నిరాశ్రిత బాలుర వసతి గృహంలో విద్యార్థులకు భోజనం అందజేశారు. కార్యక్రమంలో వాసగోని శ్రీనివాస్ గౌడ్, గుత్తి రామచందర్, వంశీ ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, వాసు,భాగ్యనంద్, శ్యామ్, రాములు, విట్టల్, కిరణ్, సతీశ్, సూర్యప్రకాశ్, రుక్మత్, హబీబ్, ఉదయ్‌బాబు, నాగరాజుగౌడ్, అన్నమ్మ, నవనీత, లలిత, స్వరూప,లీనా, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 2 : పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో తెలంగాణ సాంస్కృతిక కళా బృందం ఆధ్వర్వంలో పరిసరాల పరిశుభ్రతపై పాటలు పాడి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కళాబృందం సభ్యులు, మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఆరుబయట వేయకుండా ఆటోల్లో వేసేలా చూడాలని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్, మేనేజర్ కె.చంద్రశేఖర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, పాల్గొన్న సాంస్కృతిక కళాబృందం సభ్యులు

శివశంకర మహమ్మాయి ఆలయంలో అన్నదానం

రామంతాపూర్, సెప్టెంబర్ 2 : ఉప్పల్ శివశంకర మహమ్మాయి ఆలయంలో శ్రావణ అమావాస్యను పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహమ్మాయి దేవి అమ్మవారిని ప్రతేకంగా అలంకరించి అభిషేకం, అర్చన చేశారు. అనంతరం భక్తులు అన్నదానం చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉప్పోజి బలవంతాచారి, రాజు, గోపాల్, బ్రహ్మచారి, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, భవానిశంకర్,పవన్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

బాలాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

జవహర్‌నగర్ : అన్నదానం చేస్తున్న బాలాజీ అసోసియేషన్ సభ్యులు

జవహర్‌నగర్ : శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ బాలాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సిద్ధులుయాదవ్, గౌరిశంకర్, అశోక్, వెంకటేశ్, శ్రీధర్, వెంకటనర్సయ్య, మురళీ,గణేశ్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరికి రిమాండ్

మేడ్చల్, సెప్టెంబరు 2 : గంజాయి విక్రయించేందుకు యత్నిస్తున్న ఇద్దరిని మేడ్చల్ పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం... ఒడిశాకు చెందిన జగదీశ్ సాహు మేడ్చల్ మండలం రాజబొల్లారం పంచాయతీ మెడిసిటీ క్రాస్ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. సాహుతోపాటు ఘనపూర్ తండాకు చెందిన నునావత్ రాజ్‌కుమార్ ఒడిశాకు చెందిన జగదీశ్ బెహరా నుంచి 500 గ్రాముల గంజాయి కొనుగోలు చేశారు. అందులో 150 గ్రాముల వరకు వినియోగించగా మిగిలిన 350 గ్రాములను విక్రయించేందుకు సిద్ధమయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద 350 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకుని జగదీశ్ సాహు, రాజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. జగదీశ్ బెహరాను పట్టుకునేందుకు బృందాన్ని ఏర్పాటు చేసినట్టు పోలీసులు తెలిపారు.

పోకిరీల ఆగడాలతో భయాందోళనలో ప్రజలు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 2: పోకిరీల ఆగడాలు మితిమీరడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీలోని గోదాము వద్ద అద్దెకు ఉంటున్న యువకులు నిత్యం గంజాయి తాగుతూ కేకలు వేస్తూ కాలనీలో తిరుగుతున్నారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. పోలీసులు వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డిఫెన్స్‌కాలనీలో కూలిన చెట్ల తొలగింపు

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 2 : రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నేరేడ్‌మెట్ డివిజన్‌లో రహదారులపై అక్కడక్కడా చెట్లు నేలకూలాయి. స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ఉపేందర్‌రెడ్డి సోమవారం ఉదయం హార్టీకల్చర్ సిబ్బందికి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. స్పందించిన సిబ్బంది వెంటనే చెట్ల తొలగింపు పనులను చేపట్టారు. దాంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌కు ఘన నివాళి

జవహర్‌నగర్, సెప్టెంబర్ 2: పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎందరో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్ మున్సిపల్ అధ్యక్షుడు మలెపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకొని జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో సోమవారం వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాల అందించిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దామన్నారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు కుతాడి సాయి, యువజన విభాగం అధ్యక్షుడు వినయ్‌కుమార్, భాస్కర్, సునిత, అనంతలక్ష్మి, సుమన్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు ముదిరాజ్, సాయికృష్ణ, కుమార్, విజయ్, నర్సింహ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ : వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళుర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీకాంత్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, తదితరులు

మేడ్చల్ పట్టణంలో..

మేడ్చల్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్‌లో సోమవారం వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జీ. రమణారెడ్డి, కౌన్సిలర్లు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, కౌడె మహేశ్, నాయకులు శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి/నేరేడ్‌మెట్ : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్మరణీయుడని ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా అన్నారు. సోమవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నేరేడ్‌మెట్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అరుణోదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వాటర్ బాటిల్స్, పండ్లను జగదీశ్వర్ గుప్తా అందజేశారు. అల్వాల్‌లోని సుభాష్‌నగర్‌లో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అశోక్‌రెడ్డి,కృష్ణగౌడ్, భాస్కర్, శేఖర్, నరేశ్, సదానందం, శంకర్, రాజేందర్, జోసఫ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండలంలో..

శామీర్‌పేట : ఉమ్మడి శామీర్‌పేట మండలంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం మూడుచింతలపల్లి, శామీర్‌పేట, తూంకుంటల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు నర్సింలుయాదవ్, వైఎస్ గౌడ్, జైపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు అశోక్, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, మురళిగౌడ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

కీసరలో..

కీసర : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కీసరలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రవీందర్, సత్తిరెడ్డి, క్రిష్ణారెడ్డి, వైస్ మాజీ ఎంపీపీ జె.సత్తిరెడ్డి, నర్సింహచారి, ఆర్. ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్, శివచందర్ యాదవ్, రాజు యాదవ్,అభిలాష్,పెద్ద జంగయ్యాయాదవ్, మల్లేశ్‌యాదవ్, నర్సింహ, భిక్షపతి, నర్సింహయాదవ్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్ : మాజీ సీఎం, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని సోమవారం ఘట్‌కేసర్, పోచారం, మండలాల్లో ఘనంగా నిర్వహించారు. పోచారంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఘట్‌కేసర్‌లో ఎం.ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, చైర్‌పర్సన్ పావని, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెడిసిటీ దవాఖానకు ఉచిత బస